ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
YADADRI BHUVANAGIRI
ఆదివారం, 12 జనవరి 2025



## ఐపీఎస్ "కవిత" పై వేటు

- నల్గొండ జిల్లా ఇంటలిజెన్స్ ఎస్పీగా బాధ్యతలు
- అక్రమ వసూళ్లపై నేరుగా డీజీపీకి ఫిర్యాదులు
- సహచర సిబ్బంది నుంచి మామ్ముళ్ల వసూళ్లు
- ఇసుక, రేషన్, గుట్కా మాఫీయా నుంచి గుంజుడు
- నూతన ఎస్పీగా శ్రీనివాసరావు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
అక్రమ వసూళ్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న నల్గొండ ఇంటెలి జెన్స్ ఎస్పీ, ఐపీఎస్ అధికారిణి గంజి కవితపై వేటు పడింది. డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అక్రమాలు, వసూళ్ల ఆరోపణలతో పోలీసు అధికారులు సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. సొంత సిబ్బంది నుంచి పెద్ద మెుత్తంలో వసూళ్లు చేసినట్టు డీజీపీ కార్యాలయానికి ఫిర్యాదులు అందడంతో చర్యలు తీసుకున్నారు. 15 రోజులుగా కవిత అక్రమాలపై ఫోకస్ పెట్టిన రాష్ట్ర నిఘా విభాగం.. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణకు వచ్చింది. దీంతో ఆమెను డిజిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ వేటు వేసింది.

### అక్రమాలు బయటపెడతామని...

ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఉన్న కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టే బుల్లు, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలు పంచుకున్నట్లు సమాచారం. మిగతా 2లో..

## ఆదివాసీల సంక్షేమం కోసం
# కాంగ్రెస్ కృషి

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినయోగిస్తాం

సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

- భూభారతితో సమస్యలకు చెక్
- కేసీఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ,జనవరి11 :
ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷–లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. మిగతా 2లో..



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి

- 19 నుండి గ్రామాలలో గ్రామసభ లు,
- టామ్ టామ్ ద్వారా ప్రజలకు
- తెలియజేయాలి పథకాలపై పత్రికా
- విలేకరుల సమావేశం ఏర్పాటు చేస
- విస్తృత ప్రచారం చేయాలి
- 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే
- లబ్ధిదారుల జాబితాకు ఆమోదం
- 26 నుండి పథకాలను అమలు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- కలెక్టర్ల సమావేశంలో పథకాల అమలుపై
- సిఎం నిర్దేశించిన ఆదేశాలను
- అధికారులకు వివరించిన కలెక్టర్
- పథకాల అమలుపై నేడు జిల్లా ఇన్చార్జి
- మంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- అధ్యక్షతన సమావేశం

2 లో



# బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి



బిఆర్ఎస్ పార్టీ భువనగిరి జిల్లా కార్యాలయం పై యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యుఐ కార్యకర్తల దాడి

ఫర్నిచర్ ధ్వంసం.. పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ ముట్టడి

దాడిని ఖండించిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు

భువనగిరి,జనవరి 11(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి పోలీసుల సమక్షంలో నే ఫర్నిచర్ ధ్వంసం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ ముట్టడించి గంటపాటు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్,పార్టీ కార్యాలయం కార్యాలయంపై ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్, మిగతా 3లో..

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదివారం, 12 జనవరి 2025

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి

**19 నుండి గ్రామాలలో గ్రామసభ లు, టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలి పథకాలపై పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేస విస్తృత ప్రచారం చేయాలి**

**25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాకు ఆమోదం**

**26 నుండి పథకాలను అమలు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కలెక్టర్ల సమావేశంలో పథకాల అమలుపై సిఎం నిర్దేశించిన ఆదేశాలను అధికారులకు వివరించిన కలెక్టర్**

**పథకాల అమలుపై నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన సమావేశం**

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పై పథకాల సంసిద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పథకం ముఖ్య ఉద్దేశాలు, విధివిధానాలు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు,రాష్ట్ర స్థాయి అధికారులతో హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయా పథకాల అమలుపై నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న పథకాలలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, భూభారతి (ధరణి పోర్టల్ )లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన





భూముల గుర్తింపు, వ్యవసాయ యోగ్యం కానీ భూములను నిర్ధారించే పద్ధతి వివరాలను కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా విడతకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నమోదైన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం, ఈ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉ ండి, 2023- 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారు అర్హులని తెలిపారు. మరో పథకం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, వన్ స్టేట్ వన్ రేషన్ కార్డు పద్ధతిలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక రేషన్ కార్డులో మాత్రమే ఉండేలా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేని వారు, దారిద్ర రేఖకు దిగువానున్న వారు, అద్దె ఇండ్లలో నివాసం ఉండేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ఈ పథకాల అమలుపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన నేడు ఉ మ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

నాలుగు పథకాల అమలుకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, బృందాలు ఈ నెల 15 లోగా క్షేత్రస్థాయి పరిశీలన షెడ్యూల్ ని రూపొందించాలని, 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని, ఆదే సమయంలో అన్ని పథకాల కింద గ్రామసభలలో ఆమోదించిన లబ్ధిదారుల జాబితాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాను ఆమోదం తీసుకుని, 26 నుండి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని గ్రామసభల షెడ్యూల్ జాబితాను వెంటనే తయారుచేసి సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు.

అలాగే ఈ నెల 19 నుండి గ్రామాలలో గ్రామసభ షెడ్యూల్స్ పై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, గ్రామ-సభల షెడ్యూల్ తో పాటు, పై పథకాలపై జిల్లా, మండల స్థాయిలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు, జాబితాలను జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ పై నాలుగు పథకాలపై రూపొందించాల్సిన షెడ్యూలు, బృందాల ఏర్పాటు, గ్రామ సభల నిర్వహణ, అందుకు తగ్గ ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. రైతు భరోసా విధివిధానాలను వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, నూతన రేషన్ కార్డులపై జిల్లా పౌరసరఫరాల ఆధికారి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల పై గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ తదితరులు వివరించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి



మొదటిపేజీ తరువాయి..

ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



## చేనేత అభయహస్తం జీవో విడుదల ఎంతో హర్షనీయం: మిట్ట కోళ్ల సతీష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి): చేనేత కార్మికులకు అభయ హస్త పథకం జీవో విడుదల చేయడం ఎంతో హర్షనీయమని సూర్యాపేట పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు మిట్ట కోళ్ల సతీష్ అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండు సమీపంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేసే



స్థలంలో తెలంగాణ పద్మశాలి సంఘం సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు మిట్ట కోళ్ల సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిట్ట కోళ్ల సతీష్ మాట్లాడుతూ చేనేత అభయ హస్త పథకం జీవోను విడుదల చేయడం చేనేత సంఘ కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ జీవో వలన ఎన్నో కుటుంబాలు ఉపాధి పొందుతాయని అన్నారు. ఈ జీవో విడుదల చేయడం వలన చేనేత కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వానికి చేనేత సంఘం తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మిట్ట కోళ్ల మధు, యువజన సంఘ నాయకుడురవి, ఉపాధ్యక్షులు ఓట వీరయ్య, సహాయ కార్యదర్శిపరకాల శ్రీనివాస్, కార్యదర్శి సంంగిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ హనుమంతరావు

అడ్డగూడూరు జనవరి 11 (ప్రజా జ్యోతి) .

అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన శీల అయిలమల్లుకు మంజూరైన 37 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు అందజేశారు. ఇటీవల యాక్సిడెంట్ల గాయపడిన బాధితుడు శీల ఐలమల్లు మాట్లాడుతూ నన్ను ఆదుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదేవిధంగా అడ్డగూడూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ చిత్తలూరి హనుమంతరావుకు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునికి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం మాజీ పీ.ఎ.సి.ఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణ, చిత్తలూరి అర్వపల్లి, ఖమ్మంపాటి ఐలయ్య, శీలం మల్లయ్య, దర్శనాల యాదగిరి, కూటికంటి సోమయ్య చిత్తలూరి లింగయ్య, దర్శనాల, నాగయ్య శీల ఆవులేను, చిత్తలూరి సుధాకర్, చిత్తలూరి సోమ నరసయ్య, కూటికంటి రమేష్ , చిత్తలూరి అశోక్, శీల లింగమలు శీల కృష్ణమూర్తి, చిత్తలూరి సైదులు, చిత్తలూరి రాము కొడారి ఉపేందర్, చిత్తలూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం

- చేనేత అభయహస్తం పథకానికి 168 కోట్లు
- నేతన్న పొదుపు కోసం 115 కోట్లు
- నేతన్న భద్రత కోసం 9 కోట్లు
- నేతన్న భరోసా పథకానికి 44 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ కు క్షిరాభిషేకం**

భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగమని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు కొనియాడారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ముందు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి క్షిరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూచేనేత కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చేనేత అభయహస్తం పథకానికి 168 కోట్లు, నేతన్న పొదుపు కోసం 115 కోట్లు, నేతన్న భద్రత కోసం 9 కోట్లు, నేతన్న భరోసా పథకానికి 44 కోట్లు కేటాయించిన సందర్భంగా చేనేతల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జాలీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్ తెలంగాణ ప్రాంత



పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు అంకం మురళి సూరపల్లి శ్రీనివాసు మంగళపల్లి రాజా రమేష్ భారత భూషణ్ బొమ్మ హరిశంకర్ రుద్ర సూర్యప్రకాష్ బిట్ల గణేష్ కూరపాటి భాస్కర్ గుర్రం హేమలత మెరుగు శశికళ భోగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర,శరీర,అవయవ దానం చేయండి, ప్రాణ దాతలు కావాలి

### తెలంగాణ నేత్ర,శరీర, అవయవ దాతల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లారెడ్డి

ఆలేరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): నేత్ర, శరీర, అవయవ దానం చేయండి, ప్రాణ దాతలు కావాలి అని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం



ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.శంకర్ రావులు అన్నారు. శనివారం వారు ఆలేరు లో విలేకరులతో మాట్లాడుతూ సమాజ హితం కోరి, స్వచ్ఛందంగా అవయవ దానం చేసి, స్ఫూర్తి గా నిలువాలన్నారు. ఒక్క పార్థివ దేహం తో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారన్నారు. శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుందన్నారు. పార్థివ దేహం కాలుస్తే బూడిదవుతుంది పాతి పెడితే మట్టి అవుతుంది, పదిమందికి దానం చేస్తే వారికి జీవితాన్ని కల్పించిన వారవుతారని కాళోజి అన్నారు. కాబట్టి మరణానంతరం మనందరం సామాజిక బాధ్యతగా భావించి, మరణానంతరం శరీర దానం చేసి, తమ జీవితాలను ధన్యం చేసుకుందాం అన్నారు, నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావలసిందిగా కోరారు. వివరాలకు 8790548706 సెల్ నెంబరుకు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం వ్యవస్థాపకులు, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, పి.ఉపేందర్ రెడ్డి, సీ ఎచ్.దళపతి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, రామ కృష్ణా రావు, సుజాత, మండల రవీందర్, సాయి రెడ్డి, కె. సతీష్ రెడ్డి, డీ.రాధాకృష్ణన్, పద్మజ, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా, సాయి బాబా, మధు సుధన్, అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, సలహాదారు ఆడెపు రాజేంద్ర ప్రసాద్, దళపతి, తాటిపల్లి జనార్దన్ రెడ్డి తదితర సామాజిక వాదులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కు నాలుగు రోజులు సెలవు

తిరుమలగిరి జనవరి 11 (ప్రజా జ్యోతి):

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు మరియు కార్మికులకు తెలియజేయునది ఏమనగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం నుండి బుధవారం వరకు మార్కెట్ యార్డ్ మరియు కార్యాలయానికి నాలుగు రోజులు సెలవులు ఇవ్వడం జరిగింది కావున ఇట్టి సెలవు రోజులలో మార్కెట్ గేటు తీయబడదు ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదని తెలియజేశారు

తిరిగి అనగా గురువారం రోజు ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మార్కెట్ యార్డులోకి సరుకులను అనుమతించి క్రయవిక్రయాలు జరుపబడతాయని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ అన్నారు

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

మొదటిపేజీ తరువాయి..



నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా, రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులుచేయించడం దుర్మార్గమైన చర్య. ప్రజా స్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు, సహజం. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నది. యదా రాజా తథా ప్రజా అన్నట్లుంది. కాంగ్రెస్ పార్టీ తీరు. అని ఘాటుగా విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నరు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా? బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నది. అలాగే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రౌడీ లను గుండాలను పెంచి పోషిస్తూ ప్రోత్సహిస్తున్నారని, ఎక్కడ పడితే అక్కడ ఎమ్మెల్యే కు సంబందించిన నాయకులు కార్యకర్తలు కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని తగిన రీతిలో బుద్ధి చెబుతామని దాడికి ప్రతి దాడులకు దిగుతామణి హెచ్చరించారు.





## భాజపా నూతన పట్టణ అధ్యక్షుడు నియామకం



చిట్యాల జనవరి 11 ప్రజా జ్యోతి

చిట్యాల బీజేపీ అధ్యక్షులుగా గుండాల నరేష్ గౌడ్ చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు శివునేనిగూడెం గ్రామానికి చెందిన గుండాల నరేష్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు నియమించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , ఎన్నికల ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .పదవి ఇచ్చిన బాధ్యతను పార్టీ ఎదుగుదలకు ప్రజా సమస్యల మీద నిరంతరం పోరడతానని, నాయకులకు ,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు దిశలో కృషి చేస్తానని తెలిపారు.

## మరో మారు అరుదైన అవకాశం అందుకున్న డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

### ఢిల్లీలో జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అప్పనపేట డప్పు

గరిడేపల్లి,జనవరి 11(ప్రజా జ్యోతి):





మరో మారు అరుదైన అవకాశం డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అందుకున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు పెద్ద బజార్, విమల దంపతుల కుమారుడు డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది.76వ గణతంత్ర దినోత్సవ వేడుకులో తెలంగాణ మట్టి కళారూపం అయినా డప్పు దరువును రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినిపించబోతున్నారు.రెండవ సారి అవకాశం కల్పించడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,భారత సంగీత నాటక అకాడమీకీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్నా డప్పు సతీష్ కి అవకాశం రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూర్ ఎం జనవరి 11( ప్రజా జ్యోతి)



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నూతన కమిటీని శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీనిలో భాగంగా గౌరవాధ్యక్షులుగా ఏ.ప్రసాద్ అధ్యక్షులుగా బి ఎల్ నారాయణ ప్రధాన కార్యదర్శిగా ఏ.కిరణ్ ప్రచార కార్యదర్శి జి మల్లేష్ ఎం నరేందర్ సలహాదారులుగా శ్రీనివాస్ లక్ష్మయ్య నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవలను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ ఎం జనవరి 11(ప్రజా జ్యోతి)

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆనందంగా జరుపుకునే క్రీడలను ప్రతి సంవత్సరం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13-1-2025..14 ,15, తేదీ వరకు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ అదేవిధంగా క్రీడలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి కృష్ణ తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి

### యూ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు

కోదాడ టౌన్, జనవరి 11 ( ప్రజా జ్యోతి):

వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాముల పిలుపునిచ్చారు. శనివారం కోదాడ యూటీ ఎఫ్ ప్రాంతీయ కార్యాలయం లో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం నిలబడాలన్న ఉపాధ్యాయ



సమస్యలు పరిష్కారం కావాలన్నా ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి ని గెలిపించాలన్నారు. గత ఆరు సంవత్సరాల కాలం లో ప్రభుత్వ రంగంలోని వివిధ మేనేజ్మెంట్ల పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీ ఎఫ్, యు ఎస్ పి ఎస్ చేసే పోరాటాలకు శాసనమండలి వేదికగా గొంతిటత్తి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసారనీ మరోమారు నర్సి రెడ్డి ని గెలిపించాలన్నారు. ఈ సమావేశం లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గారు, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరరావు, పాండురంగా చారి,జ్యోతి, పూర్వ జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, అకాడమిక్ సెల్ కన్వీనర్ చందా శ్రీనివాసరావు, వివిధ మండలాల బాధ్యులు నక్క శ్రీనివాస్, ఆంజనేయులు, ఎం. శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, సైదిరెడ్డి, రాంపల్లి శ్రీను శ్రీను,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్న పిల్లలకు భోగి పండ్లు పోయడం జరిగింది. అలాగే రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణం ఎంతో అందంగా కనిపించింది. పాఠశాలలో భోగి మంటలు వేసి దాని చుట్టూ చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఉపాధ్యాయుల బృందం కళావతి ఉమా అర్చిత కుసుమాంజలి వెన్నెల సంధ్యారాణి ధనలక్ష్మి స్పందన స్వప్న భానుచంద్రిక కీర్తన సంతోష మేఘమాల అంజలి పావని దీపన అనురాధ రమ్య విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పద్మశాలీల పాలాభిషేకం

ఆలేరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): త్రిఫ్ట్ పథకాన్ని 24 నెలలకు పరిమితం చేసి నేతన్నకు 24 వేల రూపాయలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి కులస్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలభిషేకం చేశారు. శనివారం ఆలేరు పట్టణ పద్మశాలి, చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత జోలి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల చిత్రపటాలకు వారు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సిల్క్ సంఘం అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల వ్యవస్థ పట్ల ఉన్నతమైన ఆలోచనలు చేసి నేతన్నలకు 168 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. యార్న్ సబ్సిడీ పై సంవత్సరానికి నేతన్న చేత పతకం ద్వారా 24 వేల రూపాయలు మంజూరు చేసి, 36 నెలలుగా ఉన్న ట్రిఫ్ట్ పథకం 24 నెలలకు కుదించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. చేనేత భీమా యధావిధిగా కొనసాగుతుందని జోలి శాఖ ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వరరాజు, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి, బేతి రాములు, బింగి నరసింహులు, బడుగు జహంగీర్, గుజ్జ అశోక్, బేతి శ్రీనివాస్, రచ్చ హనుమంతు, మెరుగు శ్రీధర్, చిట్టి మెల్ల ఉదయ్ కుమార్, బొంతపల్లి మధు, చింతకింది రామానుజన్, పాషికంటి ఉపేందర్, అమృతం నరసింహులు, ఎలగందుల సిద్దులు, భోగ సంతోష్, ఎలగందుల యాదగిరి, రచ్చ దత్తు, భోగ వెంకటచలం, పాము మార్కండేయ, రచ్చ సత్యనారాయణ, చింతకింది మార్కండే, రచ్చ వెంకటేష్, చింతకింది గిరి తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన

గరిడేపల్లి,జనవరి 11(ప్రజా జ్యోతి):

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలతో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి




మండలం పొనుగోడు గ్రామంలో తొమ్మిదవ వార్డ్ లో మాజీ ఎంపీపీ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశరమేష్ సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా ఇన్చార్జ్ బత్తినిరాంబాబు గౌడ్, మచ్చ హుస్సేన్,వనపర్తి గురవయ్య,చామకూరి గురుస్వామి,మచ్చ లింగస్వామి,ప్రభాకర్, నందిపాటి రాజేష్,దాసరి శ్రీను, అందే వెంకటేశ్వర్లు,సత్యం, వెంకన్న,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

కోదాడ టౌన్, జనవరి 11 ( ప్రజా జ్యోతి):



ఫిబ్రవరి రెండవ తేదీన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు మా శెట్టి అనంతరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 సంవత్సరానికి గానుఆర్యవైశ్య సంఘం జిల్లా ఎన్నిక ఫిబ్రవరి రెండవ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి కోదాడ డివిజన్ కు చెందిన కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి, నడిగూడెం, మునగాల, చిలుకూరు మండలాలకు చెందిన వారు మాత్రమే నామినేషన్లను దాఖలు చేయవలసి ఉంటుందన్నారు. ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో నామినేషన్లను దాఖలు చేయాలన్నారు పోటీ చేసేవారు వ్యక్తిగతంగా నామినేషన్ ఫారం ను తీసుకొని నింపి దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. అదే రోజున దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ను ఒత్తిడి చేయండి...!

### – ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఆశాల వినతి

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకుడు దాయనంద్ ల ఆధ్వర్యంలో శనివారం ఆశా వర్కర్లు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( పి ఎల్ ఆర్ ) కు వినతిపత్రం



అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18,000 ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 50 లక్షల ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు.పెన్షన్ జీతంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో కమిషనర్ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి 20 రోజుల సెలవు ఇవ్వాలని, ఆదివారం పండుగ రోజులలో సెలవు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఆరు నెలలు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. బకాయిలు ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. వీటి పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా అధ్యక్షురాలు మహేశ్వరి, పద్మ, లక్ష్మీ, జయమ్మ, సరితా, శారద, కళావతి, విఘ్నేశ్వరి తదితరులు ఉన్నారు.

## టంగుటూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పద్మశాలి కులస్తుల పాలాభిషేకం


ఆలేరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం



168 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి స్వాగతిస్తూ శనివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామ పద్మశాలి కులస్తులు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, చేనేత జోలి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అందే రాములు, దాసి ఏసు బుషి, ఎలగందుల వెంకటేశ్వర్లు, రామ బుషి, విష్ణు, నాగరాజు, గణపురం నరసింహులు, ఎలగందుల వెంకటేష్, రాజు, సత్యనారాయణ, చింతకింది నరసింహులు, సోమయ్య, ఎలగందుల సిద్ధులు, రామచంద్రం, విటల్, దాసి లక్ష్మి తదితరులు ఉన్నారు.

## కరువు కొరల్లో కృష్ణా జలాలు వృధా

ఆత్మకూర్ ఎం జనవరి 11 (ప్రజా జ్యోతి): ఆత్మకూరు మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణంలో గత కొన్ని నెలలుగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు ను పట్టించుకునే నాథుడే అని కాలనీ వాసులు వాపోతున్నారు.. గతంలో పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న.. పట్టించుకున్న వారే లేరని పక్కన ఉన్న ఇండ్లల్లోకి గోడలకు మొత్తం నిమ్ము రావడం తో ఇబ్బంది అవుతుందని అదేవిధంగా పాఠశాల లో ఉన్న గ్రౌండ్ మొత్తం పాడైపోతుందని యువత ఆరోపించారు... ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని పలువురు కోరారు..



# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ -ఎమ్మెల్యే వేముల

చిట్యాల జనవరి 11 ప్రజా జ్యోతి

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన 195 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) కింద మంజూర్కైన 68 లక్షల 26 వేలు చెక్కలను లబ్దిదారులకు ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అన్ని విదాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల రావాలనీ అహర్నిశలు ఈ ప్రభుత్వం శ్రమిస్తుందని పేర్కొన్నారు.%దీ=ూ% పాలనలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందిదాన్ని చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనిమహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, 200 యునిట్ కరెంట్ లాంటి పథకాలు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రారంభించినం,మన నియెజకవర్గంలో 30 వేల పైచిలుకు రైతులకు రుణమాఫీ అయ్యిందనితెలిపారు.బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కు 33 కోట్ల,అయిటిపాముల లిఫ్ట్ఉ ఇరిగేషన్ కు 100 కోట్లు, పిలాయి పల్లికి 93 కోట్లు, ధర్మారెడ్డి కాల్వకు 129ంకోట్లు నిధులు తెచ్చామని పేర్కొన్నారు.ఓట్ల నాడే రాజకీయం, ప్రాణం ముఖ్యం కాబట్టి రాజకీయాలకు అతీతంగా %జవీ=ఖీ,, ూాజ% ప్రజలకు అందిద్దాం అని పేర్కొన్నారు.నా శక్తి మేరకు ఈ నియెజకవర్గం అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.కెటిఆర్ పైన కేసు పెడితే రాద్ధాంతం చేస్తుండు 55 కోట్ల రూపాయలను గుట్టు చప్పుడు కాకుండా విదేశీ కంపెనీలకు బదిలీ చేసింది అవినీతి కాదా అని అన్నారు.నీటిపారుదల విషయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు .మన సమస్యలు పరిష్కరించే మన ప్రజా ప్రభుత్వంఎల్ల వెళలా అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నకిరేకల్ మార్కెట్



కమిటీ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ %ూాజూ% చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రేనాటి వీరుడు వడ్డే ఓబన్న స్ఫూర్తితో ముందుకు పోవాలి

### – వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పోరాడాలి
### – వడ్డెర సంఘం దామరచర్ల మండల అధ్యక్షుడు ఓర్సు బిక్షం

దామరచర్ల, జనవరి 11,( ప్రజాజ్యోతి ): రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న స్ఫూర్తితో జాతి ప్రయోజనాల కోసం కృషి



చేయాలని దామరచర్ల మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు ఓర్సు బిక్షమయ్య అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం దామరచర్ల మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ తొలి దశ స్వాతంత్ర్య భారతదేశ కోసం పోరాడిన రేనాటి వీరులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి బాల్య మిత్రునిగా, సైన్యాధిపతిగా గొప్ప గొరిల్లా యుద్ధ యోధుడిగా ఉంటూ చిన్న సన్న కారు రైతులను ఏకం చేసి పదివేల మంది సైన్యాన్ని రూపొందించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత వడ్డె ఓబన్న దే అన్నారు. అలాంటి వీరుడు పుట్టిన జాతి నేడు వివక్షతకు గురవుతుందని ఉనికి కోల్పోయి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని అన్నారు. అందుకే వడ్డెరలను ఎస్టీ జాబితా లో చేర్చాలని అనేక ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, బొడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తితో ఎస్టీ జాబితాలో వడ్డెర కులాన్ని చేర్చేంతవరకు ఉద్యమాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ న్యాయమైన కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధక్ష్యుడు మహంకాళి సైదులు, దేరంగుల గోవిందు, పల్లపు గురవయ్య, దేరంగుల వేంకటేశ్వర్లు, దేరంగుల దుర్గయ్య, తురక రామకృష్ణ, వంటిపులి చెన్నారావు, మంజుల శ్రీకాంత్, గుంజ దుర్గారావు, కుంచాల శివ,గుంజ శివ శంకర్, కోమెర సైదులు, తురక శ్రీను, దేరంగుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మనిషికి ఉల్లాస ఉత్సాహాన్ని అందిస్తాయి...

దేవరకొండ, జనవరి 11(ప్రజా జ్యోతి ) నల్లగొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో శనివారం జాలే ఉండాలమ్మా - వెంకటరెడ్డి స్మార్త క్రికెట్ టోర్నమెంట్ టిపిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి జె పి ఆర్ ఇన్ఫ్రా ఎండి జాల తిలక్ రెడ్డి సహకారంతో ఒకటవ బహుమతి 27,000 రెండవ బహుమతి బందెల తిరుపతయ్య యాదవ్ 18000 మూడవ బహుమతి ఇప్ప ప్రవీణ్ రెడ్డి 9000 అందిస్తున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహ రెడ్డి రిబ్బన్న కట్ చేసి క్రికెట్ అభిమానులను ఉత్సాపరుస్తూ బ్యాట్ పట్టి ఆడిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆటలు పాటలు యువతకు ఎంతో స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాయని క్రీడాలు జాతీయ భవాని పెంపొందిస్తాయని క్రీడల్లో మానసిక ఉల్లాసం ఉంటుందని యువతకు విద్యతో పాటు ప్రతి ఆటల్లో కూడా రాణించాలని మారుమూల గ్రామాల నుండి చదువులో కానీ ఆటపాటల్లో కానీ ఎవరికి ఏ సహాయం కావాలన్నా జాల బ్రదర్స్ కుటుంబం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని చిత్రియాల గ్రామంలో ప్రతి పండగకు అండాలమ్మ వెంకటరెడ్డి ట్రస్టు ద్వారా కార్యక్రమాలు నిర్వహించి గత దసరా పండుగ రోజు బతుకమ్మను మంచిగా ఏర్పాటు చేసిన వాళ్లకు బహుమతులు ఇవ్వడం జరిగిందని మళ్లీ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి అందరికీ ట్రస్టు ద్వారా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, మార్కెట్ డైరెక్టర్ రాజు, సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బందెల వెంకటయ్య ,సిసి బ్యాంక్ డైరెక్టర్ దేవుని అంకులు ,బడేటి కిష్టయ్య, బలగోని నిరంజన్ ,మాజీ సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ యాదయ్య, బాలు నాయక్ యువత తదితరులు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదివారం, 12 జనవరి 2025

## పి ఈ టి పూల నాగయ్యకు ఘనంగా వీడ్కోలు

ఆలేరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్యకు శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో స్కూలు ప్రధానోపాధ్యాయులు





దాసరి మంజుల, ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు మంద సోమరాజు లు మాట్లాడుతూ క్రీడల, సాంఘిక, సాంస్కృతి కార్యక్రమాలలో పూల నాగయ్య తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుంటూ ఎంతోమంది విద్యార్థులను క్రీడలలో తీర్చిదిద్దుతూ జిల్లా, రాష్ట్ర, దేశ, విదేశాలలో దేశ ప్రతిష్టను పెంపొందించి ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యాయునిగా పూల నాగయ్య ధన్యుడని అన్నారు. తోటి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో స్నేహశీలుగా తరతమ వేదాలు లేకుండా కలుపుగా మాట్లాడుతూ ఇన్ని రోజులు మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని సహచర ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి పూల నాగయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి వట్టపు వెంకటేశ్వర్లు, వట్టెపు కుమార్, పోరెడ్డి రంగయ్య తదితరులున్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

కోదాడ టౌన్, జనవరి 11 ( ప్రజా జ్యోతి):
స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డేర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతల నాగేశ్వరరావు అధ్యక్షతన కోదాడ పట్టణంలో ఘనంగా శనివారం నిర్వహించారు. కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించారు. రేనాడు ప్రాంతంలో ప్రజా తిరుగుబట్టుకు నాయకత్వం వహించిన ఉయ్యాల నరసింహారెడ్డి యొక్క సర్వసైనాధ్యక్షుడిగా 9000 మంది సైనానికి నాయకత్వం వహించనట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వంటిపులి గోపయ్య, చింతల లింగయ్య, వేముల వెంకయ్య వంటిపులి శ్రీను, బత్తుల ఉపేందర్, ఉప్పతల శ్రీనివాస్, ఓర్సు దుర్గారావు, బండ్ల దాసు ఉప్పతల కోటేశ్వర రావు, వేముల బాలయ్య , దేవరంగుల శ్రీను, చల్లా సూర్యం, వేముల రాము, వల్లెపు వీరయ్య, ఉప్పతల చిన్న లింగయ్య, గుంజి సైదులు, చింతల రమేష్, పందిబోటు దుర్గారావు, రమేశ్ మరియు వడ్డెర కులపెద్దలు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినిలు

ఆలేరు జనవరి 11 (ప్రజాజ్యోతి): సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా



ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు పట్టణంలోని వి ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు విద్యతో పాటు పలు రంగాలలో రాణించాలని, ముఖ్యంగా సాంస్కృతిక రంగాలలో వారు నిష్ణాతులని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలు ముందుండాలని, తరతరాలుగా ఎన్నో వివక్షతలకు అనిచివేతకు గురవుతున్న వారు తమ సంఖ్యలను తెంచుకొని ఆధునిక సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోవడంలో మహిళలు ఈ మధ్యకాలంలో ఎన్నో విజయాలను సాధించారని అన్నారు. మహిళలకు సమానత్వాన్ని హక్కులను కల్పించిన రాజ్యాంగం పట్ల విద్యార్థినులు మహిళలకు అవగాహన కల్పించే విధంగా విద్యా వ్యవస్థ కృషి చేయాలని, తమ హక్కులను సాధించుకునేందుకు మహిళలు సంఘటితమయ్యే విధంగా విద్యార్థులు ఇప్పటినుండే చైతన్యం కలిగి భవిష్యత్తులో వచ్చే సవాల్ అని ఎదుర్కొనేందుకు తగిన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయురాలు భారతమ్మ, భట్టికారి స్వరూప విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మాదాని నవీన్, గాడి పల్లి ప్రశాంత్,




రేగోటి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు కాముని ప్రణయ్, కంతి విక్రం, వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప, కుతావత్ కమలాకర్, కే మధు, ఏ పరుశురాములు, సునంద, మదన్, మానస, జ్యోతి, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కోదాడలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడంఅభినందనీయం

### కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

కోదాడ టౌన్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి):
కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పట్టణంలోని స్థానిక



తేజ పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కాగా ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంతమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలను కోదాడలో పెట్టినందుకు జాతీయస్థాయి క్రీడాకారిని పోటీల నిర్వాహకులు పాలడుగు ఖ్యాతిని అభినందించారు. అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్ సీనియర్ క్యాటగిరిలో మెన్ అండ్ ఉమెన్ కు అదేవిధంగా యూత్ విభాగంలో



బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం వేళా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు,తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకి రామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శివ గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం.

నడిగూడెం, జనవరి 11 ,ప్రజా జ్యోతి:
నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నడిగూడెం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి సైదయ్య శనివారం తెలిపారు.నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి నడిగూడెం టౌన్ ఫీడర్ 11%ఎజ శ్రీఱఅవ% కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున అంతరాయం ఏర్పడుతుందని. వినియోగదారులు సహకరించాలని కోరారు.



# ఆలేరు పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పునః ప్రారంభం

ఆలేరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునరుద్ధరించబడినవని సబ్ పోస్ట్ మాస్టర్ భూపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో



మాట్లాడుతూ ఆధార్ కార్డులో సవరణలు, ముఖ్యంగా చిన్నపిల్లలకు కొత్త, ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లల యొక్క ఫోటోలు, వేలిముద్రల నమోదు కొరకు ఆలేరు పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలని అన్నారు. 10 సంవత్సరాల ఆడపిల్లలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం, పది సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలు మగ బిడ్డల నమోదు కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలలో చేరడానికి ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. ఆసరా లబ్ధిదారులు తమ వేలి ముద్రలు రాకుండా పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ సిబ్బంది ద్వారా డ్రా చేసుకునే వారు, ఆధార్ అప్డేట్ చేసుకోవడం ద్వారా తమ వేలిముద్రలతో డబ్బులు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆలేరు, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బాప్టిస్ట్ చర్చ్ లో నూతన డైరీ ఆవిష్కరణ

కోదాడ టౌన్, జనవరి 11 ( ప్రజా జ్యోతి): బాప్టిస్ట్ చర్చ్ లో నూతన డైరీ నీసంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డైరీ




ద్వారా దిన చర్యలు సంవత్సర ప్లాన్, ఎంతో సుందరంగా అచ్చు వేయబడినవని తెలిపారు. ఈ డైరీ ద్వారా ప్రతిరోజు మనము దేవుని సన్నిధిని దగ్గరగా ఉంటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ నెంబర్ శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య, సంఘ సభ్యులు బొల్లి కొండ కోటయ్య, జగ్గు నాయక్ విజయానంద్ మోజెస్ రాంబాబు స్టీఫెన్, మెరీనా రాణి మేరమ్మ ద్రాక్షావల్లి తబిత సీత సుధా,రమ్యశ్రీ మేరా బి యేసు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్.ఎస్.యు ఐ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి: గడ్డం సతీష్ గౌడ్



ఆత్మకూర్ ఎం పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భారతరాష్ట్రసమితి పార్టీ కార్యాలయంపై ఎన్ఎస్యుఐ కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి అసలు తెలంగాణలో రాష్టములో శాంతి భద్రతలు కరువయ్యాయి అయ్యా సిఎం రేవంత్ రెడ్డి మీ ప్రభుత్వంపై ప్రశ్నిస్తే ఇచ్చిన హామీల గూర్చి అడిగితే దాడుల ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? మీరు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా అడగడం నేరమా? ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేస్తే వాటిని అడగడం తప్పా? నిరుద్యోగ భృతి నెలకు 4 వేల రూపాయలు ప్రతి విద్యార్థికి విద్యా భరోసా కార్డు మీద 5 లక్షలు ఇస్తామన్నారు అవి అడగడం తప్పా దేనికి ఈ దాడులు చేతనైతే వాటిని ప్రజలకు చెరవేయండి అది చేత కాక ఇలా భౌతిక దాడులు చేయడం సిగ్గుచేటు మీరు ఎన్ని దాడులు చేసిన ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు.

# స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు సరైనది కాదు

కోదాడ టౌన్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి): స్వర్ణకారులు, వెండి బంగారం వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు సరైనది కాదు అని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహ చారి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేటు నగల షాపులు వచ్చి చిన్న వ్యాపారస్తులు స్వర్ణకారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా తరుణంలో ఎప్పుడో బ్రిటిష్ వారు పెట్టిన చట్టాలతో దొంగ బంగారం రికవరీ పేరిట పోలీసులు స్వర్ణకారులను, వ్యాపారస్తులను వేధించడం మానుకోవాలి అన్నారు. చట్టాల్లో మార్పులు చేసి నిజంగా దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడితే అతని ఆస్తులు అమ్మి సొమ్ము రికవరీ చేయాలి లేనిపక్షంలో కఠిన శిక్షలు వేసి జీవితాంతం జైల్లో ఉంచాలి అన్నారు. అనంతరం స్వర్ణకారులు బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు ఐక్యత వర్ధిల్లాలంటూ చేతిలో చెయ్యేసి ఐక్యత చాటుతూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, కోదాడ నియోజకవర్గ



విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ అనంతరపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### - ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి (సాగర్), జనవరి 11, (ప్రజాజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం





మండలంలోని బంటువెంకన్న భావి తండ, సపావత్ తండాలలో సంక్రాంతి పండగ సందర్భంగా మెరావత్ ముని నాయక్ (ఆస్ట్రేలియా) గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమైన సమాజాన్ని క్రీడా మైదానం నుంచి ప్రారంభం అవుతుందన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుధ్యం పెంపొందుతోందని పేర్కొన్నారు. అనంతరం ఆయన క్రికెట్ ఆట ఆడి యువకులను ఉత్సాహపరిచారు. బట్టువెంకన్న బావి తండా, చింతలపాలెం జట్ల ఫ్రెండ్లీ మ్యాచ్ కు కోటిరెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బి.వి రమణ రాజు, సీనియర్ నాయకులు తెరా రాఘవ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు జటావత్ శ్రావణ్ కుమార్ నాయక్, ప్రకాష్ నాయక్, గర్కనెట్ తండ మాజీ ఉప సర్పంచ్ కిషోర్ నాయక్, బి.ఆర్.ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు గడ్డమీది నాగార్జున, బంటువెంకన్న బావి తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్.వెంకట్రావు, జరావత్ మేఘు నాయక్, లాల్సింగ్, జామ్లు, రవి, రంగా, సంతోష్, లచ్చిరాం, మరియు సపావత్ తండా నాయకులు యస్. చందు నాయక్, మంగ్యా, కె.బాలూ, దాసర్, పంతు, నాగా, స్వామి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విపస్య పాఠశాలలో ముగ్గుల పోటీలు

### పండుగల ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియాలి

### మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై విజయభాయి

నల్గొండ జనవరి 11 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయభాయి అన్నారు. శనివారం సంక్రాంతి సందర్భంగా విపస్య పాఠశాలలో ఏర్పాటుచేసిన ముగ్గులు, పతంగుల పోటీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు.. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేలా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి, పతంగులు ఎగరవేసి అందరినీ ఆకట్టుకున్నారనీ అన్నారు. ఈ పోటీలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొనడం విశేషమని అన్నారు. సంక్రాంతి సంబరాలను పాఠశాలలో ముగ్గులు , పతంగులు ఎగరవేయడం, భోగి మంటలు వేయడం వంటి కార్యక్రమాలు చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు,పతంగుల పోటీలలో గెలుపొందిన విజేతలకు విశిష్ట అతిథిగా పాల్గొన్న గెజిటెడ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దేవపాల,ప్రిన్సిపల్ గోపాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం ను కలిసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్

హాలియా,జనవరి11(ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ విజయ్ విహార్ లో జరుగుతున్న గిరిజన ఆదివాసి శిక్షణ శిబిరం ముగింపు



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ ను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పరిచయం చేసి గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి తనవంతూ కృషి చేశారని చెప్పారు.అదేవిధంగా సాగర్ నియోజకవర్గంలో అనిల్ కుమార్ యాదవ్ నిరుద్యోగుల కోసం జాబ్ మేళలు,నిర్వహించిన సామాజిక కార్యక్రమాలను డిప్యూటీ సీఎంకు వివరించారు.సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని డిప్యూటీ సీఎం అన్నారు.సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

-త్రీప్ట ఫండ్ చేనేత కార్మికులకు ఒక వరం

నాంపల్లి, జనవరి,11(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిప్ట ఫండ్ ను చేనేత కార్మికులకు వరం లాంటిదని నాంపల్లి చేనేతల కార్మికుల సంఘం సభ్యులు



సంఘం గణేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగడి బజార్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి చేనేత కార్మికులకు చేనేత భీమా మరియు త్రిప్ట ఫండ్ ను ఏర్పాటు చేయడంతో చేనేత కార్మికుల బతుకులు మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. అందుకు కృతజ్ఞతలు భావంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా చేనేత కార్మికులు ఎంతో ఆనందంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిప్ట్ ఫండ్ మరియు చేనేత భీమా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంతో ఉన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి రంగయ్య , గుర్రం బిక్షమయ్య, శ్రీరాములు, గుర్రం భరతయ్య, గుర్రం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, రుద్ర వెంకటేశ్వర్లు, సంగెపు లక్ష్మణ్, తిరందాస్ వెంకటేష్, సంగెపు మల్లేష్,పిల్లలమర్రి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు భరోసా 15 వేలు ఇస్తామని ఇప్పుడు మాట తప్పారు.
### మార్పు అంటే విగ్రహాలు మారిస్తే రాదు
### కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసే తీరును ఎండగట్టిన బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు
### తుంగతుర్తిలో అర్ధనగ్న వేషధారణతో సీతయ్య ఆందోళన

తుంగతుర్తి,జనవరి 11,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులను అడుగడుగునా మోసం చేస్తున్నదని, మోసాలకు ఆ పార్టీ మారుపేరని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య విమర్శించారు. ఎన్నికల సమయంలో రూ.15 వేలు ఇస్తామని ఊదరగొట్టి, ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని మోసం చేస్తున్నదని కాంగ్రెస్‌పై విమర్శించారు.ఎన్నికలు వస్తే తప్పా, కాంగ్రెస్ ప్రభుత్వానికి పథకాలు గుర్తుకొచ్చేలా లేవని ఆరోపించారు. ఏ ఒక్క పథకంపైనా స్పష్టత లేదని, పేరుకు మాత్రం ఫ్రీ బస్సు పథకాన్ని ప్రారంభించారన్నారు. ఏ పల్లెకు వెళ్లినా కరెంట్ సక్రమంగా ఉండడం లేదని, 24 గంటల ఉచిత కరెంట్ అన్న మాటలు ఉత్తుత్తివేనన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, రూ. 4 వేల పింఛన్, మహిళలకు






మండిపడ్డారు. రైతు భరోసాపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...కల్ల బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ%౫% ఏడాది గడిచినా రైతు భరోసా ఊసెత్తలేదని.. స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయని రైతు భరోసా రాగమెత్తుకున్నదని విమర్శించారు. ఏడాదికి రూ.15 వేలంటూ ఒకసారి, కాదు.. కాదు.. రూ.12 వేలు అంటూ డ్రామాలాడుతున్నదని ధ్వజమెత్తారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రైతులను నట్టేట ముంచుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పొంతనలేని మాటలు చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకుల తీరును చూస్తున్న జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి.. కాబట్టి రైతు భరోసా పథకాన్ని ముందలేసుకున్నారని రూ. 2500 ఆర్థిక సాయం పథకాలు ఏమైనట్టు అని ప్రశ్నించారు. వడ్లకు బోనస్ ఇస్తామన్న మాటలు బోగస్ అయ్యాయని, కూరగాయాలకు ధరలే లేవని, రైతులు గోస పడుతున్నారని వాపోయారు. కేసీఆర్ ప్రభుత్వంలో సాగు సంబురంగా సాగిందని, రేవంత్‌రెడ్డి పాలన వచ్చాక రైతన్న పరిస్థితి అధోగతిపాలయ్యిందని దుయ్యబట్టారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా విగ్రహాలు మారుస్తున్నారని ఎద్దేవ చేశారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఅన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం యాదవ్,దొంగరి శ్రీనివాస్,గాజుల యాదగిరి, కొండగడుపుల నాగయ్య,అంగోత్తునరేష్, మట్టి పల్లి వెంకట్, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తొ పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆరోపించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో యుటిఎఫ్ టీచర్స్ భవన్ నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ వస్తే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 8700 కోట్ల స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థులను, విద్యాసంస్థల యాజమాన్యా లను ఇబ్బందులు గురిచేస్తుంద న్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకులాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక నాన్ టీచింగ్,కుకింగ్ ఫ్యాకల్టీ పూర్తిగా నింపకుండా గురుకులాలలో అనేక సమస్యలు వస్తున్నా పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడం కొరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించ కుండా విద్యారంగాన్ని తూట్లు పొడిచేలావ్యవహరిస్తుంద న్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలకు,సంక్షేమ హాస్టళ్లకు,కస్తూర్బా గాంధీ పాఠశాలలకు సొంత భవనం నిర్మించకుండా అద్దె భవనాలలో నడుస్తుండడం వల్ల విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకుండానే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఉన్న విద్యారంగ సంస్థలలో సమస్యలు పరిష్కరించకుండా కొత్తగా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల పేరుతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రక్కదోవ పట్టిస్తున్నారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ఉద్యమాలకు సిద్ధమవుతావని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సైదా నాయక్, లక్ష్మణ్,వెంకటేష్ రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు జగదీష్,వీరన్న, సంపత్, నవదీప్, త్రిష,పుష్పలత,చరణ్ వర్శిత్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి డిమాండ్**

భువనగిరి,జనవరి 11(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకుల దాడిని ఖండించిన బిఆర్ఎస్ రాష్ట్ర



నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేనా మీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్,పార్టీ నేతలపై మరియు కార్యాలయాలపై దాడుల.ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ఘాటుగా విమర్శించారు.ముఖ్యమంత్రి పోలీసుల సమక్షంలోనే కార్యాలయాలపై దాడులు అలాగే కార్యకర్తలపై కూడా దాడులు రాష్ట్రంలో గాడి తప్పిన లా అండ్ ఆర్డర్.. యదేచ్ఛగా కాంగ్రెస్ నాయకుల దాడులు కొనసాగు తున్నాయని అన్నారు.ఇక భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రౌడీలను గుండాలను పెంచి పోషిస్తున్నారని ఎక్కడ పడితే అక్కడ,భూములు కబ్జాలు జరుగుతున్నాయని అయిన వారిని ప్రోత్సాహిస్తూ వస్తున్నారని అన్నారు.ఇప్పుడైనా పోలీస్ అధికారులు దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఇటువంటి దాడులు పునరావృతమైతే దాడికి ప్రతి దాడి తప్పదని హెచ్చరించారు.

# యువత క్రీడలలో రాణించాలి

## మునుగోడు నియోజకవర్గ వాలీబాల్ లీగ్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం,
జనవరి 11, (ప్రజాజ్యోతి) : యువకులు క్రీడలలో ఆసక్తిని పెంచుకొని రాణించాలని మునుగోడు నియోజకవర్గం లీగ్ టోర్నమెంట్ స్పాన్సర్,



బిఆర్ఎస్ నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం మునుగోడు నియోజకవర్గం వాలీబాల్ ఆటల పోటీలను శివరాత్రి కవిత విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ యువకులు చదువు, ఉద్యోగం తో పాటు క్రీడలలోనూ రాణించాలన్నారు. నిత్యం క్రీడలలో నైపుణ్యాన్ని సాధిస్తే మానసికంగా బలంగా తయారవుతారన్నారు. ఇది చదువుకు మానసిక పరిపక్వతకు దారితీసి ఉన్నతస్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఇందుకోసమే తాను నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ పోటీలను గత సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, రాచకొండ గిరి, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, జక్కిడి ధన్వంత రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, మాజీ సర్పంచులు జక్కర్తి పాపయ్య, పాండురంగ నాయక్, కొండ శ్రీను, నాయకులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, గంగాదేవి సత్తయ్య, సిద్ధగోని శ్రీను, జినుకల కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విమర్శలు మానుకొని ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలి

**మీరు అక్రమంగా సంపాదించిన సంపద తో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయండి,**
**ఆలేరు కంటెస్ట్ డ్ ఎమ్మెల్యే పెంట రమేష్**

ఆలేరు, జనవరి 10(ప్రజాజ్యోతి): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య పై ఆలేరు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, మాటలు యుద్ధం చేస్తు, ఆలేరు నియోజకవర్గ ప్రజల, ఓటరు ల మనోభాలను దెబ్బ తీస్తున్నారని,



చాతనైతే ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కంటెస్ట్ డ్ ఎమ్మెల్యే పెంట రమేష్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ తమ అక్రమ దందాల గురించి ప్రజల దృష్టిని మ-రల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత లు అక్రమంగా సంపాదించిన సంపదతో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఇటీవల కాలంలో ఇరువురు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతి, అక్రమాల గురించి మాట్లాడుతున్నారని, ఆలేరు ఓటర్ల మైన మేము ఇలాంటి అక్రమార్కులకు ఓట్లు వేసి ఎమ్మెల్యేలు గా ఆశీర్వాదించినమా అని వారు ఆవేదన చెందుతున్నారు అన్నారు. తెలంగాణ ఏర్పాటు 10 సంవత్సరాల కాలంలో ఆలేరు అన్ని రంగాలలో వెనకబడిపోయిందని, సాగునీరు, త్రాగునీరు లేక గ్రామాలలో నిరుద్యోగంతో యువకులు పట్టణాలకు వెళుతున్నారని, రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక కష్టాలు పడుతుంటే ఇవేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ ఒకరి పై ఒకరు ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని, ఆరోపణలు, విమర్శలు మని, అక్రమంగా మీరు సంపాదించిన సంపదతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి, సాగు నీటి పారుదలకు ఉపయోగించి, మీ యొక్క చిత్త శుద్ధి నిరూపించుకోవాలని వారిని కోరారు.

# క్రాంతి ఫౌండేషన్ హై స్కూల్ లో సంక్రాంతి పండుగ సంబరాలు

కోదాడ టౌన్, జనవరి 11 ( ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు



పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రంగురంగుల తో ముగ్గుల పండుగగా, సిరివెన్నెలను కురిపించే రంగురంగుల ముగ్గులను ఇంటిముందర వేస్తూ, మహిళలందరూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగని మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ పండుగలని, అందరు కలిసిమెలిసి జరుపుకునేవే పండుగలు అని, విద్యార్థులకు మన భారతదేశ సంస్కృతి నేటి తరానికి ఈ పండగల ద్వారానే తెలుపుతామని, పాఠశాల అనేది ఒక చిన్న సమాజం అని, విద్యార్థులకు పండుగలు వాటి ప్రత్యేకతలు ఇలా భాగస్వామ్యులను చేస్తూ నిర్వహిస్తే వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకుంటారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి

**వడ్డే ఓబన్న జయంతిని వేడుకలు అధికారికంగా గుర్తించడం హర్షనీయం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తుల అభివృద్ధికి వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు అల కుంట్ల బాలకృష్ణ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ రోడ్డులో స్వాతంత్ర సమ-రయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి వడ్డెర జాతి ఐక్యతకు పాటుపడిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించేలా ప్రకటించడం పట్ల ప్రతి ఒక్కరు హర్ష వ్యక్తం చేస్తున్నామన్నారు.శ్రమనే ఆయుధంగా చేసుకొని జీవిస్తున్న వడ్డెర కులవృత్తి రోజురోజుకు కనుమరుగైపోతుందని ప్రభుత్వం కులవృత్తిని కాపాడుకునేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు.గతంలో వడ్డెర కులస్తులను సంచార జాతులలో గుర్తించారని ప్రస్తుతం బీసీ ఏలో కలపడం మూలంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని ప్రభుత్వాలు సహకరించి తిరిగి సంచార జాతిలోని ఎస్టీ చేర్చాలని కోరారు.రానున్న స్థానిక ఎన్నికల్లో వడ్డెర కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతి కరుణాకర్,బత్తుల రమేష్,ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు దిండ్ల అంజయ్య,నాయకులు శివరాత్రి రవి ,కొడిదల రాంబాబు,శివరాత్రి గోపి,శివరాత్రి విజయ్ ,కొంచెం విజయ్ కుమార్,రూపాని వీరబాబు,సతీష్ ,అశోక్ అలకుంట్ల శ్రీను ఓర్సు శైలజ,భద్రమ్మ లక్ష్మయ్య మహేష్ వెంకన్న రూపాని రాములు సూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

## – సామాజిక సేవా కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు.

మునగాల జనవరి 11 (ప్రజా జ్యోతి):–
సంక్రాంతి సంబరాల్లో భాగంగా మునగాల మండల కేంద్రంలో ఈ నెల 13, 14 వ తేదీల్లో అమ్మా నాన్న ఫౌండేషన్ లకమారపు రత్నమాల జ్ఞాపకార్థం మునగాల మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సామాజిక సేవా కార్యకర్త మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



మునగాల మండల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఈ పోటీల్లో మునగాల మరియు పరిసర ప్రాంత మహిళ సోదరీమణులందరూ పాల్గొనాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళ సోదరీమణులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులు అందజేస్తామని తెలిపారు వీటితోపాటు పోటీల్లో పాల్గొని ప్రతి మహిళా సోదరికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేస్తామన్నారు. 13వ తేదీ భోగి పండుగ రోజున పోలీస్ స్టేషన్ పక్కన గల రాళ్ల బావి సెంటర్లో, మరియు రెండో రోజు సంక్రాంతి పండుగ రోజున కెనరా బ్యాంక్ పక్కన ఉన్న రషీద్ బజార్లో నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే పోటీల్లో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మొదటిరోజు నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న మహిళలు మరుసటి రోజు నిర్వహించే పోటీల్లో కూడా పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నంది పురస్కారం అందుకున్న తెలుగు ఉపాధ్యాయులు సోమయాజుల భవాని

మఠంపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన తెలుగు ఉపాధ్యాయిని ప్రస్తుతం జెడ్పిహెచ్ఎస్ పెదవీడు లో పనిచేయుచున్న సోమయాజుల భవాని విద్యాసేవా రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకుగాను హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 తెలుగు వెలుగు నంది పురస్కార మహోత్సవంలో నంది పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి నందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజ్ రాజ్ కుమార్ విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డా.వంగాల శాంతి కృష్ణ,కవి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతి,సాహితీ వేదిక సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మఠంపల్లి గ్రామస్తులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు భవాని ని అభినందించారు.



## ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

నేరేడుచర్ల జనవరి 11 (ప్రజా జ్యోతి)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు



అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి న్యాయవాది సుంకరి ప్రదీప్తి సుబ్బారావు పూర్ణ తిరుపతమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో యువతకు బంగారు భవిష్యత్తు

**-సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు.**

మునగాల జనవరి 11 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైవిరెడ్డి విజ్ఞాన లైబ్రరీ కేంద్రాన్ని సూర్యాపేట



జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు యువతకు బంగారు భవిష్యత్తు లాంటివని, గ్రంథాలయాలు యువతకు విజ్ఞాన భాండాగారాలుగా ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకోవాలని, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, పందిరి ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్, సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రముఖ విద్యావేత్త రాయపూడి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వేదాంత భజన మందిరంలో ఘనంగా కుడారై మహోత్సం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి):

సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజార్ నందు గల వేదాంత భజన మందిరం నందు ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఈ



సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ శృతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని 108 కుడారై పాయసములను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వేదాంత భజన మందిరం నందు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో భక్తులకు కుడారై పాయసం అందిస్తున్నారని,వారికి భగవంతుని ఆశీర్వాదం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నకరకంటి నాగరాజు,కోశాధికారి సోమ అశోక్,పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్,వాసవి క్లబ్ జెడ్ సి చల్లా లక్ష్మయ్య,శీలా శంకర్,చిత్తలూరి శ్రీధర్,చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ పాస్ బుక్ తో అక్రమంగా భూమి కబ్జా

### మా భూమి తనదంటూ కబ్జా చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు గుండపనేని సుధాకర్ రావు

సూర్యాపేట ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి): అధికార పార్టీలో ఉంటే తాను ఏం చేసినా చెల్లుతుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్పు ఫేస్ పాస్ బుక్ తో డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసి కంచె వేసి ఆక్రమించుకోబోతుండగా నిజమైన యజమాని గుండపనేని సుధాకర్ రావు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో 232 సర్వే నెంబర్లు 50 గుంటల భూమిని తాను 1990లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2010లో రిటైర్డ్ ఎమ్మార్వో సుందర్ జారీ చేసిన ఫేక్ పాస్బుక్ తో అక్రమ డాక్యుమెంటేషన్ చేయించుకుని బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తమ భూమి పైకి వచ్చి ఆక్రమించుకుంటు దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు పాసుబుక్కును రద్దు చేస్తూ నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ శ్యామ్ రిజ్వే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై 2016లో ఇలాగే డాక్టర్ తమ భూమిపైకి రాగా ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్నానని ఎవరి భూమియిన తాను కబ్జా చేయవచ్చని దురాలోచనతో తమ భూమి పైకి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ప్రజా ప్రతినిధి వారం రోజులుగా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈ విషయమై తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న డాక్టర్ పై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. సదరు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మా పేర ఉన్నాయని మేము మా కుమార్తె చదువు కోసం లోన్ కూడా తీసుకున్నట్లు



వివరించారు. ప్రస్తుతం ఆ భూమి తనదంటూ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అన్యాయం దుర్మార్గం అన్నారు. అధికారంలో ఉన్నాము ఏమి చేసినా నడుస్తుంది అనుకుంటున్నారని అది సరికాదన్నారు.

# నరహంతకున్ని బయటికి తెచ్చేందుకు... నకిలీ పత్రాలు సృష్టించారు

– సెన్సేషనల్ ప్రణయ్ హత్య కేసులో సుఫారీ కిల్లర్ బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలతో కోర్టును మోసగించిన పాత నేరస్థులు

– నిందితుల వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): 2018లో దేశవ్యాప్తంగా సెన్సేషనల్ పరువు హత్యగా పేరుగాంచిన ప్రణయ్ హత్య కేసులో సుపారీ కిల్లర్ బీహార్ కు



చెందిన సుభాష్ శర్మ ను బెయిల్ పై తీసుకువచ్చేందుకు ఓ పాత నేరస్తుల ముఠా పకడ్బందీ పథకం వేసింది... నకిలీ పత్రాలు సృష్టించి, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి, కార్యాలయం ముద్రలు వేసుకుని ఏకంగా కోర్టునే బురిడీ కొట్టించింది.... అనుమానించిన కోర్టు ఆదేశాలతో చాకచక్యంగా విచారణ చేపట్టిన మిర్యాలగూడ పోలీసులు ముఠా గుట్టు రట్టు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని... వారి అక్రమ వ్యవహారాన్ని బయటికి తీసే పనిలో పడ్డారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలో 2018 లో జరిగిన పెరుమాళ్ళ ప్రణయ్ పరువు హత్య కేసు అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో బీహార్ కు చెందిన సుపారి కిల్లర్ సుభాష్ శర్మ ప్రధానమైన నిందితుడిగా ఉన్నాడు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో కొనసాగుతుండగా, సుభాష్ శర్మ బెయిల్ కోసం ప్రయత్నం చేస్తున్నప్పటికీ కేసు తీవ్రత దృష్ట్యా పోలీసులు, న్యాయవాదులు సమన్వయంతో బెయిల్ రాకుండా కోర్టు దృష్టికి తీసుకువెళ్లే ఆపామన్నారు. సదరు నిందితుడు సుభాష్ హైకోర్టు నుండి బెలు పొందినప్పటికీ, షూరిటీలు పెట్టాలంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో ఈ క్రమంలో కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పాత నేరస్తుడు వంగాల సైదులు అలియాస్ గణేష్ ను సంప్రదించగా మరో ఇద్దరు నిందితులు మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన చింతచెర్ల దేవయ్య, ముక్కామల మల్లేష్ లను కలుపుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాళీ ఫారాలను తీసుకుని, పాములపాడు గ్రామపంచాయతీ ఆఫీస్ ముద్రలు తయారు చేయించి, పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలు వేసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కోర్టు వారికి సమర్పించారని తెలిపారు. ఈ పత్రాలను పరిశీలించాల్సిందిగా కోర్టు ఆదేశించడంతో అట్టి పత్రాలను నకిలీవిగా అనుమానించిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలతో లోతుగా విచారణ చేపట్టారన్నారు. పాములపాడు గ్రామ కార్యదర్శి మున్నా సైదులు అవి తన సంతకాలు కాదంటూ తెలపడంతో పాటు, ఫోర్జరీ జరిగిందంటూ వేములపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో లోతుగా విచారణ చేపట్టిన పోలీసులకు నిందితుడు వంగాల సైదులు పాత నేరస్థుడని అతనిపై 22 కేసులు ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. గతంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో కూడా ఓ మర్డర్ కేసులో ఇలాగే నకిలీ షూరిటీ పత్రాల సమర్పించినట్లుగా కేసు నమోదు ఉన్నట్లుగా వెలుగు చూసిందని తెలిపారు. దీంతో సదరు నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. తిరిగి కేసులు కీలక నిందితులను గుర్తించేందుకు కస్టడీలోకి తీసుకుంటామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన రూరల్ సీఐ కె.వీరబాబు, వేములపల్లి ఎస్ ఐ డి. వెంకటేశ్వర్లు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### నగదు రహిత వైద్యం, పిఆర్సి అమలు చేయాలి

### 45 మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా జిల్లాఅధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి

నల్గొండ జనవరి 11( ప్రజా జ్యోతి)

రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లాఅధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో శనివారం పెన్షనర్స్ భవన్లో జరిగిన మండల శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పిఆర్సి అమలు, ఇతర అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం 45 మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా వారితో కేక్ కట్ చేయించిన అనంతరం వారిని సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం యాదవాసుదేవ్ జెల్లా శ్రీశైలం మోహన్‌రావు రంగయ్య జి సుధాకర్ శేషారెడ్డి జెల్లా పుల్లయ్య కేశవాచారి ఆంజనేయులు రామలింగం, ముత్యాల కష్ణయ్య ఎం కేశవాచారి పి. రమేష్ రవిప్రసాద్ రావు బాలరాజు బిక్షం ఆజాంఅలి తదితరులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి



## జయ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి): జయ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు





జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్,డైరెక్టర్లు బింగి,జ్యోతి,జెల్లా పద్మ లు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారని,పోటీలో దాదాపు 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారని పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు.విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా హరిదాసులు,గంగిరెద్దులు,పతంగులను ముగ్గులలో రంగు రంగులతో వేసిన,పాఠశాల ప్రాంగణం ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ యన్. కిషోర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ గా డాక్టర్ యన్. కిషోర్ రెడ్డి నియమించిన సందర్భంగా శనివారం రోజున



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేసి శాలువాతో సత్కరించిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ గా డాక్టర్ యన్. కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామీణ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(ప్రజాజ్యోతి): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 104ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిది వాసవి క్లబ్బుల సహకారంతో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు,వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించారు.గంగిరెద్దుల ఆటలు హరిదాసు కీర్తనలతో విద్యానగర్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా 44 వ వార్డు కౌన్సిలర్,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కి రేణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం ముగ్గుల పోటీలు వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు.భావితరాలకు మన పండుగల విశేషాలను తెలియజేయుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ యామ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సింగిరి కొండ రవీందర్,ఐఇసి సభ్యులు బండారు సత్యనారాయణ తోట శ్యాంప్రసాద్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి క్యాబినెట్





సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ కోశాధికారి వెంపటి శబరినాథ్ ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్ రాచకొండ శ్రీనివాస్ మిర్యాల వెంకటేశ్వర్లు గుండా శ్రీదేవి గుడుగుంట్ల విద్యాసాగర్ ఆర్సీలు మిరియాల సుధాకర్ గుమ్మడవెల్లి శ్యామ్ డిస్టిక్ ఇన్చార్జిలు కలకోట లక్ష్మయ్య వంగవీటి రమేష్ గుండా శ్రీధర్ మిట్టపల్లి రమేష్,గుండా సుధా మాధురి బిక్కుమల్ల లక్ష్మి మీలా వీరమని జేసీలు చల్లా లక్ష్మయ్య తల్లాడ శ్రీనివాస్ మాడుగుల మణికంఠ గుమ్మడవెల్లి శ్రీకాంత్,8 క్లబ్బుల ప్రెసిడెంట్లు మంచాల శ్రీనివాస్ తప్పి అనిల్ కుమార్ ఉప్పల రవి వెంపటి రవితేజ మిట్టపల్లి శ్రీదేవి దాచేపల్లి సంధ్య బొల్లం హైమావతి,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ' మత్తు ' ముఠా గుట్టు... రట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

### – మత్తు పదార్థాలు తయారీ, రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర కేటుగాడి పట్టివేత

### – 55 లక్షల విలువైన 5.45 కేజీల ఆల్ఫా జోలం స్వాధీనం

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): అతనో కెమికల్ ఇంజనీర్... విలాసాలకు అలవాటు పడి... ఈజీగా డబ్బు సంపాదించేందుకు వక్రమార్గం



పట్టాడు... సొంత ఊర్లో కోళ్ల ఫారం పెట్టి దాని మాటన మత్తు పదార్థాలు తయారు చేస్తూ ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ... దర్జాగా దండుకుంటున్న వ్యవహారాన్ని



ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కట్టడి చేశారు. నిందితుడి నుండి భారీ ఎత్తున ఆల్ఫా జోలం ను స్వాధీనం చేసుకొని స్తావరాన్ని ధ్వంసం చేశారు. మిర్యాలగూడ ఎక్సైజ్ సీఐ మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా,దర్శి మండలం, ఉమామహేశ్వరం ప్రాంతానికి చెందిన వజ్రాల రాజశేఖర్ రెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ చేసి, హైదరాబాదులో జీవనోపాధి కోసం పనిచేస్తున్నాడు. విలాసాలకు అలవాటు పడి, ఈజీగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో స్వగ్రామంలో పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసి, దాని ముసుగులో ఆల్ఫో జోలం తయారు చేస్తూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ విషయంపై పక్కా సమాచారం అందడంతో తెలంగాణ ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ బిబి కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్



టిఫ్‌ఏ టీం ఎక్సైజ్ సూపరింటిండెంట్ అంజిరెడ్డి, సిఐ నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది మిర్యాలగూడలోని అద్దంకి – నార్కెట్పల్లి రహదారిపై ఈదులు కూడా



చౌరస్తా వద్ద నిందితులు రాజశేఖర్ రెడ్డి, ఒంటేరు కృష్ణ చైతన్యలను, వాహనాన్ని అదుపులోకి తీసుకుని పరిశీలించగా, కొద్ది మొత్తంలో ఆల్ఫా జోలం పట్టుబడింది. సదరు నిందితులను తమదైన స్టైల్లో విచారించడంతో అక్రమ దందా వ్యవహారం మొత్తం వెలుగు లోకి రావడంతో, నిందితులతో సహా దర్శిలో మత్తుపదార్థాన్ని తయారు చేసే స్థావరాన్ని గుర్తించి, 5.35 కేజీల ఆల్ఫాజోలం ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్లో దాని విలువ సుమారు 55 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.



## లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో కుడార్రై ఉత్సవము

మఠంపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి:
మఠంపల్లి మండలం మట్టపల్లి మహక్షేత్రములో ధనుర్మాసము సందర్భముగా శ్రీ గోదాదేవి అమ్మవారికి మాసము మొత్తము తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజలు నిర్వహించబడుచున్నవి.ఈ కార్యక్రమములో భాగముగా శనివారము ఉదయం గం౹౹11–00లకు కె.బదరీనారాయణాచార్యులు,నరసింహాచార్యులు అర్చకుల వారిచే కుడార్రై ఉత్సవము అత్యంత వైభవముగా నిర్వహించబడినది. తదనంతరం కుడార్రై ప్రసాదము భక్తులకు వితరణ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్,కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్,దేవాలయ అర్చకులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే దాడులు చేయడమా.. ?

**పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి**

**సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

సంస్థాన్ నారాయణపురం, జనవరి 11, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ భౌతిక దాడులు పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడమే ప్రజా పాలన అని సర్పంచుల సంఘం రాష్ట్ర





జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి లు విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ప్రజల కోసం కాంగ్రెస్ పాలనపై ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తే వారిపై భౌతిక దాడులకు ప్రయత్నించి తర్వాత పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడానికి తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చరా అని నిలదీశారు. దాడులు చేస్తున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడానికి ఈ దాడుల వెనక కాంగ్రెస్ పార్టీ పెద్దల హస్త ఉందని అనుమానం వస్తుందన్నారు. వెంటనే పార్టీ కార్యాలయం పై దాడులు చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపాక నాగయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, మెడబోయిన గణేష్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్న





పిల్లలకు భోగి పండ్లు పోయడం జరిగింది. అలాగే రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణం ఎంతో అందంగా కనిపించింది. పాఠశాలలో భోగి మంటలు వేసి దాని చుట్టూ చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఉపాధ్యాయుల బృందం కళావతి ఉమా అర్చిత కుసుమాంజలి వెన్నెల సంధ్యారాణి ధనలక్ష్మి స్పందన స్వప్న భానుచంద్రిక కీర్తన సంతోష మేఘమాల అంజలి పావని దీపన అనురాధ రమ్య విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## వివేకానందుని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

వివేకానంద యువకేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో



వివేకానందుని జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 35 సంవత్సరాల క్రితం వివేకానంద యువ కేంద్ర సంఘాన్ని స్థాపించినట్లు తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు వివేకానందుని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివేకానందుని ఆశయ సాధన కోసం యువత మేలుకో దేశాన్ని ఏలుకోనే నినాదంతో ప్రతి సంవత్సరం కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ జయంతి ఉత్సవ కార్యక్రమాలకు గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాపర్తి వెంకటేష్ గౌడ్ కోరారు.

## రంగనాయక దేవాలయంలో కుడారై

**స్వామివారికి అర్పించిన కూడారై ప్రసాదం**

**భక్తులు వేసిన గోదాదేవి వర్ణ చిత్రం**

**స్వామి వారి కళ్యాణం సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు**

ఆలేరు జనవరి 11 (ప్రజాజ్యోతి): ధనుర్మాసం పురస్కరించుకొని గత 25 రోజులుగా ఆలేరు పట్టణంలోని శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజాలలో భాగంగా శనివారం రంగనాయక స్వామి కి ప్రీతిపాత్రమైన



కూడారై ప్రసాదం స్వామివారికి నివేదించారు. శనివారం జరిగిన స్వామివారి నిత్య పూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారి అర్ధాంగి గోదాదేవి వర్ణ చిత్రపటాన్ని రంగులతో భక్తులు వేయగా, అనంతరం 118 కళాశాలతో ప్రత్యేకంగా వండిన ప్రసాదాన్ని స్వామివారికి పూజారులు మంగళపల్లి శేషగిరి, రాజు పంతులు అర్పించారు. ఈనెల 13న జరిగే గోదాదేవి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏట నిర్వహిస్తున్న విధంగా స్వామివారికి ఇష్టమైన నాట్యరీతులను చిన్నారులు అభ్యసించగా వారికి శిక్షకురాలు కళ్యాణి పలు రీతులలో నాట్య భంగిమలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, లత, జ్యోతి, సాహితీ తదితరులున్నారు.





## బీఆర్ఎస్ పార్టీ పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ దుండగులను శిక్షించాలి

బిఆర్ఎస్ నాయకులు తడకమళ్ళ రవికుమార్

తుంగతుర్తి, జనవరి 11,(ప్రజా జ్యోతి): యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో



ఆయన విలేకరులతో మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ ఫర్నిచర్ ధ్వంసం చేసిన దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు గుర్తించి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాంతి భద్రతలు కరువైయ్యాయని దానికి నిదర్శనమే ప్రతిపక్ష నాయకులపై దాడులేనని పేర్కొన్నారు. మరోసారి జరుగుకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొజ్జ సాయికిరణ్, గునిగంటి సతీష్ పాల్గొన్నారు.

## లాభాల కోసం కాదు సామాన్యుడి సొంతింటి కల సహకారం చేసేందుకే ఉషోదయ టౌన్షిప్ ఏర్పాటు

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): లాభాల కోసం కాకుండా సామాన్యుడి స్వంతింటి కల సహకారం అయ్యేందుకు,వ్యాపార వాణిజ్య కేంద్రంగా



దినదిన అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి సమీపంలోని శ్రీనివాస్ నగర్ వద్ద సకల సౌకర్యాలతో అన్ని ప్రభుత్వ అనుమతులతో గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెంచర్ నిర్వాహకులు కర్ణాటీ విజయ్ కుమార్,దోసపాటి శ్రీనివాస్, ముజ్జ రామకృష్ణ, కోలా జనార్ధన్ లు తెలిపారు. శనివారం టౌన్షిప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి వాస్తు తో కూడిన ఇంటి నిర్మాణాలు పచ్చని చెట్లు..విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ వాటర్,డ్రైనేజీ సిస్టంతో ఐమాక్స్ లైట్ల జిలుగు వెలుగులలో కాలనీ ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నాహకులను చేస్తున్నారు. చిన్నపిల్లలకు ఆటస్థలం,అవుట్డోర్ జిమ్,24 గంటల మంచినీటి సౌకర్యం,క్రీడా ప్రాంగణం నిరంతరం భద్రతా వలయంలో వెంచర్ కు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. సకల సౌకర్యాలను కల్పిస్తూ సామాన్యుడికి అందుబాటు ధరలో ఈ వెంచర్ ను రూపొందించామన్నారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీజేపీ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు గా ఎన్నికైన రత్నపురం బలరాం



భువనగిరి,జనవరి 11(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ బీజేపీ పార్టీ అధ్యక్షులు,24వ వార్డు కౌన్సిలర్ రత్నపురం బలరాం ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ తెలిపారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్,పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాయకుల కార్యకర్తల సహకారం తో,ఎక్కువ సీట్లు గెలిచే విధంగా కృషి చేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని అన్నారు. అలాగే నా అధ్యక్ష పదవి నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి నా తోటి కౌన్సిలర్ లకు పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.